‘ఉపాధి హామీ’ని సద్వినియోగం చేసుకోవాలి

అక్కారంలో ఉపాధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

గజ్వేల్, నవంబర్ 26: జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని అక్కారంలో రైతు రామగౌడ్ వ్యవసాయ పొలంలో ఫామ్‌పాండ్ పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సువర్ణ, ఎంపీడీవో శ్రవణ్, మాజీ సర్పంచ్ బాలచంద్రం, ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి, కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

ముత్తన్నపేటలో..

బెజ్జంకి, నవంబర్ 26: ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి వరదరెడ్డి కోరారు. మండలంలోని ముత్తన్నపేటలో జరిగిన పనుల జాతరలో ఆయన పాల్గొన్నారు. గాగిల్లాపూర్, బెజ్జంకి క్రాసింగ్‌లో పనులను ఆయన ప్రారంభించారు. ముత్తన్నపేటలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చెరువు కట్టపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

అక్బర్‌పేట-భూంపల్లి దవాఖాన పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి(అక్బర్‌పేట-భూంపల్లి) నవంబర్ 26: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తానని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని భూంపల్లిలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. నూతనంగా నిర్మిస్తున్న దవాఖాన పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉమారాణి బాల గౌడ్, ఉపసర్పంచ్ ప్రభాకర్ పాల్గొన్నారు.

తుక్కాపూర్‌లో...

తొగుట, నవంబర్ 26: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని తొగుట ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం తొగుట మండలంలోని తుక్కాపూర్‌లో 35 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ చెరుకు విజయారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి, జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, తొగుట మాజీ సర్పంచ్ పగల కొండల్‌రెడ్డి, కనకయ్య,తొగుట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సాయికుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఉపలయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ, పార్టీ గ్రామ అధ్యక్షుడు బర్రెంకల స్వామి పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భక్తిమార్గంలో పయనించాలి

పూజలు చేస్తున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి

రాయపోల్, నవంబర్ 26: ప్రతిఒక్కరూ భక్తిమార్గంలో పయనించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్‌లో నూతన దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం అలయ కమిటీ సభ్యులు ఆయన్ని సన్మానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రహీముద్దీన్, నియోజకవర్గ బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఆంజనేయులుగౌడ్, చంద్రారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

పరామర్శ

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 26: అనారోగ్యంతో మృతి చెందిన దొమ్మాట మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులను మంగళవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు చేసిన సేవలతో పాటు రామచంద్రారెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

శైలజ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

సిద్దిపేట, నవంబర్ 26: వాంకిడి గిరిజన పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థిని శైలజ మృతి చెందడంలో ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి అన్నారు. మంగళవారం సిద్దిపేటలోని అంబేద్కర్ సర్కిల్‌లో విద్యార్థిని శైలజ చిత్రపటానికి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదకొండు నెలల్లో 43 మంది గురుకుల పాఠశాల విద్యార్థులు మృతి చెందడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జరాజు, బండి శ్రీకాంత్, రమేశ్, లింగం, ప్రశాంత్, సాయి, రాకేశ్, నాగరాజు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి నవంబర్ 26: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, సీనియర్ నాయకుడు సూకరి లింగం ఆరోపించారు. మంగళవారం మిరుదొడ్డిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలకు ఏమి చేశారని రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవాలు నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీల్లో ఒక్కటైనా సీఎం అమలు చేశారా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని పెంచితే సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర పరువు తీస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బాపురెడ్డి, సత్యనారాయణ, అహ్మద్, స్వామి, బైరయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

మలుపు తిప్పిన కేసీఆర్ దీక్షా దివస్

దీక్షా దివస్ సన్నాహక సమావేశానికి హాజరైన చేర్యాల ప్రాంత బీఆర్ఎస్ ముఖ్య నాయకులు

చేర్యాల, నవంబర్ 26: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో మహానేత కేసీఆర్ చేపట్టిన దీక్షా దివస్ మలుపు తిప్పిందని బీఆర్ఎస్ చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల ముఖ్య నాయకులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్షా దివస్ సన్నాహక సమావేశానికి చేర్యాల ప్రాంతానికి చెందిన ముఖ్య నాయకులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు హాజరయ్యారు.

అధిక సంఖ్యలో తరలిరావాలి

హుస్నాబాద్, నవంబర్ 26: తెలంగాణ ఉద్యమంలో కీలక మలుపు చోటు చేసుకున్న నవంబర్ 29వ తేదీన జరగబోయే దీక్షా దివస్ కార్యక్రమానికి హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాల కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని మున్సిపల్ వైస్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మాజీ ఎంపీపీ లకావత్ మానస, మాజీ జడ్పీటీసీ భూక్యా మంగ, మార్కెట్ మాజీ చైర్మన్ కాసర్ల అశోక్‌బాబు, అధికార ప్రతినిధి మల్లి కార్జున్‌రెడ్డి, నాయకులు ఎండీ అన్వర్, వంశీధర్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, కొక్కుల సురేశ్, పర శురామ్, లింగాల సాయన్న, తిప్పారపు శ్రీకాంత్, సదానందం పాల్గొన్నారు.

ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలి

- జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి



మద్దూరు: సలాఖపూర్‌లో పశువుల పాక నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాలలో మడలేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 26: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేయాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ధూళిమిట్ట మండలంలోని లింగాపూర్, మద్దూరు మండలంలోని సలాఖపూర్ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పశువుల పాకల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్లు, మురుగు కాల్వలతో పాటు బీటీ రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో చేర్యాల ఏఎంసీ చైర్మన్ నల్లనాగుల శ్వేత, వైస్‌చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి, ఏపీడీ శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రత్యేకాధికారి రాధిక, తహసీల్దార్లు మధుసూదన్, రహీం, ఎంపీడీవో రామ్మోహన్, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మద్దూరు, ధూళిమిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోష్‌కుమార్, మంద యాదగిరి, మాజీ వైస్‌ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం, మాజీ సర్పంచ్‌లు ముక్క కనకయ్య, సందిటి లక్ష్మి, వంగ భాస్కర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రాజుగౌడ్, అశోక్ పాల్గొన్నారు.

మడలేశ్వరస్వామిని దర్శించుకున్న పల్లా

చేర్యాల, నవంబర్ 26: రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద చెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన మడలేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే పల్లాను రజక సంఘం నాయకులు ఆహ్వానించి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ రజక కుల ఆరాధ్యదైవమైన మడలేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బీఆర్ఎస్ యువజన విభాగం నాలుగు మండలాల ఇన్‌చార్జి శివగారి అంజయ్య, రాచకొండ శ్రీను, తుమ్మలపల్లి కనకయ్య, బస్వరాజు యాదగిరి, ఎర్రోళ్ల పరశురాములు,రాచకొండ సత్యం, బస్వరాజు శ్రీశైలం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, అంకు గారి శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి, టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, కార్యదర్శి బూరగోని తిరుపతిగౌడ్, కూరపాటి మధుసూదన్, పచ్చిమడ్ల సిద్ధిరాములు, పచ్చిమడ్ల మానస, కందుకూరి సిద్ధిలింగం, జింకల పర్వతాలుయాదవ్, చింతల పరశురాములు, పాక పరశురాములు, బీరెడ్డి ఇన్నారెడ్డి, యాట భిక్షపతి పాల్గొన్నారు.

ఫామ్‌పండ్ పనులకు భూమి పూజ

కొమురవెల్లి, నవంబర్ 26: మండలంలోని కిష్టంపేటలో రైతు బొంగు చంద్రశేఖర్ భూమిలో చేపట్టిన ఫామ్‌పండ్ పనులను మంగళవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఈజీఎస్ పనుల ద్వారా హరితహారం విజయవంతం చేశామని, ఇప్పుడు అలాగే కొనసాగించాలని అధికారులను అదేశించారు. అనంతరం ఉపాధిహామీ 100 రోజుల పనులను విజయవంతంగా పూర్తి చేసుకున్న వాళ్లను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో చేర్యాల ఏఎంసీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత, పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణాగౌడ్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో కుమారస్వామి, డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గీస భిక్షపతి, మాజీ జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప, మాజీ వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బీమనపల్లి కరుణాకర్, నాయకులు బొంగు రాజేందర్‌రెడ్డి, కొండ శ్రీధర్, గొల్ల పల్లి కిష్టయ్య, ముత్యం నర్సింహులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు

అయ్యప్ప ఆలయంలో స్వాములతో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, నవంబర్ 26: అయ్యప్ప దేవాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజలో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములతో కలిసి పూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మెట్టయ్య, గుంటుక రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయిరమాదేవి

రాజ్యాంగ ప్రవేశికను చదువుతున్న సాయిరమాదేవి

సిద్దిపేట టౌన్, నవంబర్ 26: భారత రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని జిల్లా న్యాయమూర్తి సాయిరమాదేవి అన్నారు. సిద్దిపేట కోర్టు సమావేశం మందిరంలో మంగళవారం జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లీగల్ అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగంలోని హక్కులతో పాలు బాధ్యతలను కూడా గుర్తించాలన్నారు.అంతకు ముందు న్యాయమూర్తి సాయిరమాదేవి భారత రాజ్యాంగ ప్రవేశికను చదివారు. జడ్జిలు స్వాతిరెడ్డి, మిలింద్ కాంబ్లే, శ్రావణియాదవ్, తరణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, న్యాయవాదులు సాయిబాబ, రవీందర్, ప్రవీణ్‌రెడ్డి, రాజిరెడ్డి, పత్రిప్రకాశ్, రాములు, కోర్టు లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో

హుస్నాబాద్, నవంబర్ 26: సమన్యాయం అందించడమే రాజ్యాంగ లక్ష్యమని మున్సిఫ్‌కోర్టు జడ్జి కృష్ణతేజ అన్నారు. హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీమోహన్, న్యాయవాదులు సాయిని మల్లేశం, రామకృష్ణ, సంపత్, ప్రిన్సిపాల్ గంగాధర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కరుణాకర్ పాల్గొన్నారు.

వినియోగించుకోవాలి

జగదేవపూర్, నవంబర్ 26: ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, గజ్వేల్ న్యాయ సేవాక మిటీ అధ్యక్షురాలు ప్రియాంక అన్నారు. జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో ఎంఈవో మాధవరెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం జడ్జి ప్రియాంకను సన్మానించారు. న్యాయవాది భాస్కర్, ఇన్‌చార్జి హెచ్‌ఎం ప్రభాకర్‌రెడ్డి, ఏఎస్సై రమణారెడ్డి పాల్గొన్నారు.

కేసులు పరిష్కరించాలి

సిద్దిపేట కలెక్టరేట్, నవంబర్ 26: 2023లో పెండింగ్ కేసులను తర్వగా పరిష్కరించాలని సీపీ అనురాధ పోలీస్ అధికారులకు సూచించారు. మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న కేసులపై ఆమె పోలీసుల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు, మహిళల మిస్సింగ్ కేసుల్లో దరఖాస్తు రాగానే వెంటనే కేసు నమోదు చేసి పరిశోధన చేయాలన్నారు. మిస్సింగ్ కేసుల్లో ఎలాంటి అలసత్వం వహించవద్దన్నారు. మొబైల్ ఫోన్లను వెంటనే రికవరీ చేసి సంబంధిత బాధితులకు అప్పగించాలన్నారు. డిసెంబరు14న జరిగే జాతీయ మెగాలోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించాలన్నారు. ప్రతి పీఎస్ పరిధిలో ఉన్న బెల్ట్ షాపులపై నిఘా ఉంచాలన్నారు. డ్రగ్ ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, అభయ యాప్, సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించాలన్నారు. సమీక్షలో సిద్దిపేట ఏసీపీ మధు, గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడాకారిణికి సన్మానం

జయహాసిని సన్మానిస్తున్న సీపీ అనురాధ

సిద్దిపేట కలెక్టరేట్, నవంబర్ 26: ఎస్‌జీఎఫ్ అండర్-14 విభాగంలో జాతీయ స్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపికైన గజ్వేల్‌కు చెందిన జయహాసినిని సిద్దిపేట సీపీ అనురాధ మంగళవారం సన్మానించి అభినందించారు. గజ్వేల్ పీఎస్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సంతోష్‌కుమార్ కూతురు జయహాసిని సన్మానించారు. జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడలు యూపీలోని వారణాసిలో డిసెంబర్ 10 నుంచి 14వరకు జరగనున్నాయి. అదనపు డీసీపీ మల్లారెడ్డి, ఏసీపీలు పురుషోత్తంరెడ్డి, మధు, రవీందర్, కానిస్టేబుల్ సంతోష్‌కుమార్, తెలంగాణ పోలీస్ సంఘం ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీలకు విద్యార్థుల ఎంపిక

అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

చేర్యాల, నవంబర్ 26: జపాన్ కరాటే షోటో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 29, 30, డిసెంబర్ 1వ తేదీల్లో కేరళ రాష్ట్రంలోని త్రిసూర్ జిల్లా స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించే అంతర్జాతీయ షోటోకాన్ కరాటే పోటీలకు జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ సెన్సాయి ఎంఎస్ పాషా(బ్లాక్ బెల్ట్ ఆరో డాన్) మంగళవారం ప్రకటనలో తెలిపారు. పోటీలకు ప్రపంచ గ్రాండ్ మాస్టర్ మాసావో కగావా(బ్లాక్ బెల్ట్ 9వ డాన్ జపాన్) పాల్గొనున్నట్లు తెలిపారు. పోటీలకు 12 దేశాల నుంచి రెండు వేల మంది కరాటే క్రీడాకారులు, ముఖ్య శిక్షకులు పాల్గొంటున్నట్లు తెలిపారు.జిల్లా నుంచి సొప్పరి ఎల్లాదాసు, జె.లోకేశ్, అస్మాతరానుమ్, హరిబా హుసైన్, అబ్దుల్ అహద్ అలీ బేగ్, చొప్పరి రిషిత్, చేర్యాలకు చెందిన సదా బోయిన మహేశ్, అభినవ్, సీహెచ్.రాజ్‌కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు.

మట్టి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

దుద్దెడలో గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 26: కొండపాక మండలం దుద్దెడలో ‘మన ఊరిలో పనుల జాతర, రాజ్యాంగ దినోత్సవానికి మంగళవారం కలెక్టర్ మనుచౌదరి హాజరయ్యారు. రైల్వే ట్రాక్ నుంచి బందారం వరకు ఈజీఎస్ నిధులతో చేపట్టిన మట్టి రోడ్డు పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఉత్తమ సేవలు అందించిన గ్రామపంచాయతీ సిబ్బంది, 100 రోజులు పనిదినాలు పూర్తి చేసుకున్న ఉపాధి హామీ కూలీలను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, సెట్విన్ అధికారి అమినా, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్

అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి(అక్బర్‌పేట-భూంపల్లి) నవంబర్ 26: ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో డీబీఎఫ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న పాదయాత్రను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అంబేద్కర్ సంఘం నాయకులు యాదగిరి, కూమార్, స్వామి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

రాయపోల్, నవంబర్ 26: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా ప్రాజెక్టు అధికారి రాజయ్య అధికారులకు సూచించారు. మంగళవారం దౌల్తాబాద్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ఐకేపీ సెంటర్లలోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం యాదగిరి, సీసీ విజయలక్ష్మి, వీవోఏ రజిత, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

గజ్వేల్, నవంబర్ 26: ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డివిజన్ సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని దిలాల్‌పూర్‌లో మంగళవారం శాంపిల్స్‌ను సేకరించారు. దేవదాసు, దుర్గాగౌడ్, నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 26 : కుకునూరుపల్లి మండల కేంద్రంలో బస్సు, ట్రాక్టర్ ఢీ కొని పలువురికి గాయాలయ్యాయి. గజ్వేల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మంగళవారం హైదరాబాద్ నుంచి సిద్దిపేటకు వెళ్తున్న క్రమంలో రాంగ్ రూట్‌లో ధాన్యంలోడ్‌తో వస్తున్న ట్రాక్టర్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ట్రాక్టర్ పూర్తిగా ధ్వంసం కాగా బస్సు డ్రైవర్ దాస్‌తో పాటు బస్సులో ప్రయాణిస్తున్న నీలిమ, అరుణ, విజయ, శిరీషకు గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న కొండపాక 108 అంబులెన్స్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ శ్రీనివాస్ బాధితులకు ప్రథమ చికిత్స చేయడంతో పాటు వారిని గజ్వేల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బస్సు డ్రైవర్ దాస్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

కస్తూరిపల్లి పెద్దమ్మ దేవాలయానికి హరీశ్‌రావు విరాళం

కస్తూరిపల్లిలో మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

చిన్నకోడూరు, నవంబర్ 26: మండలంలోని కస్తూరిపల్లి గ్రామ ముదిరాజ్ కులస్తులు నిర్మిస్తున్న పెద్దమ్మ దేవాలయానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు గ్రానెట్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామ నాయకులు దేవాలయం వద్దకు వెళ్లి ముదిరాజ్ సంఘం నాయకులకు గ్రానెట్ అందించారు. గ్రామ మాజీ సర్పంచ్ పద్మా గోవిందగిరిస్వామి, ఉప సర్పంచ్ స్వామి, మాజీ సర్పంచ్ పోర్ల బాలరాజ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దారం శ్రీనివాస్, బీఆర్ఎస్వీ మండల ప్రధాన కార్యదర్శి పడిగే లింగం, పార్టీ కార్యకర్త మనోజ్‌గౌడ్ ముదిరాజ్, సంఘం పెద్ద తేలు బాలయ్య, సొసైటీ అధ్యక్షుడు తేలు చంద్రం, సభ్యులు రమేశ్, తేలు లక్ష్మణ్, గుడిపల్లి లింగయ్య, తేలుచంద్రం ముదిరాజ్ కులస్తులు మాట్లాడారు. దేవాలయ నిర్మాణానికి గ్రానెట్ అందించిన హరిశ్‌రావుకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

నాచగిరిలో దీపోత్సవం

వర్గల్,నవంబర్26: నాచగిరి లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రం కార్తికమాస దీపోత్సవాల వెలుగులతో అలరారుతున్నది. మంగళవారం రాత్రి హనుమత్స్వరూపంలో వేదిక ఏర్పాటుచేసి చతురస్రాకారంలో దీపాలు వెలిగించారు. బుధవారం సాయంత్రం ఆలయంలో మాధవానందసరస్వతీస్వామి అనుగ్రహభాషణం ఉంటుందని ఈవో అన్నపూర్ణ తెలిపారు.

మాట తప్పిన కాంగ్రెస్

వర్గల్,నవంబర్26: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమగ్రశిక్షా ఉద్యోగులను అధికారంలోకి రాగానే రెగ్యులర్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ మాట తప్పిందని సమగ్రశిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి,జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్ ఆరోపించారు. మంగళవారం వర్గల్‌లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులతో కలిసి వారు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. డాటా ఎంట్రీ సిబ్బంది, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మహా పాదయాత్